క్లుప్తంగా

31న రాఖీ పౌర్ణమి

ఆసిఫాబాద్‌అర్బన్: పవిత్ర శ్రావణ మాసం ఈనెల 17న ప్రారంభం కానుండగా, శ్రావణ మాసంలో జరుపుకునే పండుగల తేదీలను భార్గవ అర్చక సంఘం అధ్యక్షుడు ఒజ్జల శిరీష్‌శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21న నాగపంచమి, 25న వరలక్ష్మి శుక్రవారం, 31న రాఖీపౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, సెప్టెంబర్ 3న సంకటహర చతుర్థి (చంద్రోదయం రాత్రి 9.24 నిమిషాలకు), 6న స్మార్థ శ్రీకృష్ణ జన్మాష్టమి, 7న వైష్ణవ జన్మాష్టమి, 14న పొలాల అమావాస్య పండుగలు జరుపుకోవాలని సూచించారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



సరుకులు అందజేస్తున్న నాయకులు

పెంచికల్‌పేట్: మండలంలోని గుండెపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు ఆర్క అశోక్ ఇటీవల పాముకాటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆదివాసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తలండి మధుకర్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు, నగదు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆలం సకరాం, బాపు, మధుకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలతో శివసత్తులు

దహెగాం: మండల కేంద్రంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. స్వరూప పూజారి ఆధ్వర్యంలో బోనాలు ఎత్తుకొని బ్యాండు మేళాలతో వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా శివసత్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

'దొడ్డిదారిన బీసీ వసతి గృహాల్లో నియామకాలు'



మాట్లాడుతున్న జాఫర్

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా ఉపాధి కల్పనాధికారి రవికృష్ణ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలతో కుమ్మక్కై ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాఫర్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని బీసీ హాస్టల్, గురుకులాల్లో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా కామటి, వాచ్‌మెన్ తదితర పోస్టులను భర్తీ చేశారన్నారు. కలెక్టర్ స్పందించి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాంచందర్, ప్రశాంత్, తిరుపతి ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాగజ్‌నగర్‌టౌన్: సిర్పూర్(టి) మండలం వెంకట్రావ్‌పేట గ్రామస్తులు పలువురు బుధవారం కాగజ్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి రావి శ్రీనివాస్ పార్టీలోకి ఆహ్వానించారు.

మందకృష్ణ మాదిగను సన్మానించిన హరీశ్‌బాబు

కాగజ్‌నగర్‌టౌన్: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను మంగళవారం రాత్రి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

కాలనీల్లో సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న సొసైటీ సభ్యులు

ఆసిఫాబాద్‌అర్బన్: కార్మికుల సమ్మెతో పట్టణంలోని పలు కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోయిందని ముస్లీం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అన్నారు. కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం గ్రామపంచాయతీ ఇన్‌చార్జి ఈవో వంశీకృష్ణకు తన కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ కాలనీల్లో డ్రెయినేజీలు సరిగా లేవన్నారు. నాయకులు ఉబేద్‌బిన్ యాహియా, నిసార్, అహ్మద్‌బిన్ అబ్దుల్లా, షబ్బీర్, ఇమ్రాన్, ఆదిల్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

కెరమెరి: మండలంలోని కెస్లాగూడ, సాకడ, మెట్టపిప్రి, హట్టి, కరంజివాడ, కొఠారి, కొలాంగూడ, గోండ్‌గూడ, మోడి తదితర గ్రామాల్లో ప్రపంచ, ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీలు బుధవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో పెర్సాపేన్‌కు, కుమురం భీం ప్రతిమలకు పూజలు చేసి జెండాలు ఎగురవేశారు. హట్టి బేస్ క్యాంపులో భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కెరమెరిలోని ఆదివాసీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మండల కేంద్రం నుంచి జోడేఘాట్ వరకు బైక్ ర్యాలీతోపాటు పాదయాత్రగా తరలివెళ్లారు. జోడేఘాట్‌లో కుమురంభీం, కుమురం సూరు విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం కెరమెరి నుంచి ఆసిఫాబాద్‌కు ర్యాలీగా తరలివెళ్లారు. ఎంపీపీ మోతిరాం, వైస్‌ఎంపీపీ అబ్దుల్‌కలాం, సర్పంచ్‌లు న్యానేశ్వర్, ఎంపీటీసీ సకారాం, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కోవ విజయ్, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోవ ఇందిరా పాల్గొన్నారు.

తిర్యాణి: ఆదివాసీలు విద్యావంతులు కావాలని ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్నాక ప్రవీణ్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని కుమురంభీం చౌక్ వద్ద భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత



కౌటాల: కౌటాలలో ర్యాలీ తీస్తున్న ఆదివాసీలు



కెరమెరి: జెండాకు మొక్కుతున్న ఆదివాసీలు

ప్రభుత్వాలపై ఉందన్నారు. తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు వెడ్మ భగవంత్‌రావు, మండల అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు సెడ్మకి రాము, మడావి షేకు, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

చింతలమానెపల్లి: ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివాసీ సాంప్రదాయాలతో పూజలు చేశారు. ఆదివాసీవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలలో ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.

కౌటాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివాసీలు బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కుమురం భీం కమ్యూనిటీ భవనం ఎదుట ఆదివాసీ నాయకులు జెండా ఎగురవేశారు. కమ్యూనిటీ హాల్ నుంచి కుమురం భీం చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీర్దండి, గురుడుపేట, మొగడ్‌దగడ్, తుమ్మిడిహెట్టి, తలోడి, గుడ్లబోరి, బోదంపల్లి, కనికి గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, మన్నెవార్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మెర్పల్లి బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోశం, నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని గువ్వలగూడలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈజ్‌గాం ఎస్సై రమేస్‌కుమార్, ఆదివాసీ కొలావార్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్స వెంకటేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు బుర్స రంగయ్య, మండల అధ్యక్షుడు విలాస్, ఉపాధ్యక్షుడు పోచం, నర్సింహులు, భీమయ్య, సర్పంచ్ పవిత్ర ధన్‌రాజ్, పీఏసీఎస్ చైర్మన్ ఉమామహేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ పుష్పలత, ఆట జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కృష్ణపెల్లి ఎంపీటీసీ ఆత్రం సాయి, బిక్షమయ్య, భుజంగరావు, విశ్వేశ్వరరావు, నాయకులు శంకర్, లాలయ్య, తిరుపతి పాల్గొన్నారు.



తిర్యాణి: భీం విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న ఆదివాసీలు



చింతలమానెపల్లి: వేడుకల్లో పాల్గొన్న ఎస్సై వెంకటేష్



కాగజ్‌నగర్‌రూరల్: నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ కృష్ణారావు



జోడేఘాట్‌లో కుమురంభీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

లోనవెల్లి పీహెచ్‌సీ తనిఖీ

సిర్పూర్(టి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పుల సంఖ్యను పెంచాలని జిల్లా డీఎంహెచ్‌వో రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని లోనవెల్లి పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులు ధరంసింగ్, రసీద్‌ఖాన్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

కౌటాల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఈజీఎస్ ఏపీవో పూర్ణిమ బుధవారం తెలిపారు. మండలంలో 2021 నుంచి 2023 వరకు చేపట్టిన ఉపాధిహామీ పనులపై 12వ సామాజిక తనిఖీ బృందం ద్వారా గ్రామాల్లో వారం రోజుల పాటు సామాజిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

డిగ్రీలో చేరడానికి ప్రత్యేక అవకాశం

కాగజ్‌నగర్‌టౌన్: ఇంటర్ పాసై ఇప్పటివరకు డిగ్రీలో చేరని విద్యార్థులకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం తెలిపారు. ఈ నెల 13 వరకు విద్యార్థులు దోస్త్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ కేంద్రంలో, 7013607011 నంబర్‌పై సంప్రదించాలన్నారు.

నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

చింతలమానెపల్లి: మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. మండలంలోని బాలాజీ అనుకోడ రైతువేదికలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

గ్రామాల్లో కేంద్ర బృందం తనిఖీలు

కౌటాల: మండలంలోని వీరవెల్లి గ్రామపంచాయతీలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సర్వేలో భాగంగా కేంద్ర బృందం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మండల స్థాయిలో అధికారులతో కలిసి బృందం సభ్యులు రాకేష్, జిల్లా స్థాయి సభ్యుడు ఫణికుమార్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి మరుగుదొడ్ల వినియోగం, డంపింగ్ యార్డులు, ఇంకుడు గుంతలు, పారిశుద్ధ్య నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్లలో తడి, పొడి చెత్తను వేరుచేసే విధానం వంటి పనులు పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలోని రికార్డులు పరిశీలించారు. ఎంపీవో మౌనిక, సర్పంచ్ ద్రౌపతి, ఉప సర్పంచ్ కొండయ్య, పంచాయతీ కార్యదర్శులు అశోక్, సాయికృష్ణ, భాస్కర్, తిరుపతి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్లూర్ గ్రామపంచాయితీలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సర్వేలో భాగంగా కేంద్ర బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించారు. పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను, డంపింగ్ యార్డులను పరిశీలించారు. తనిఖీల నివేదికలు సిద్ధం చేశారు. బృందం సభ్యులు సుద్దల గణేష్, గాండ్ల సునీల్, ఎంపీడీవో గంగాసింగ్, మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ, సర్పంచ్ దుర్గం రాజన్న, పంచాయతీ కార్యదర్శి జావీద్, కోఆప్షన్ సభ్యుడు సాజీద్, ఏపీవో సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.



కౌటాల: రికార్డులు పరిశీలిస్తున్న సభ్యులు

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని రాస్పెల్లి, వంజీరి గ్రామాల్లో బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ బృందం సభ్యులు పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. జిల్లా లైజన్ అధికారి శ్యాంకుమార్, జిల్లా కోఆర్డినేటర్ కిశోర్‌ల ఆధ్వర్యంలో మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, సెగ్రిగేషన్ షెడ్‌ల వినియోగంపై ఆరా తీశారు. రాస్పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో గౌరీశంకర్, ఏపీవో సోహెబ్, సర్పంచ్‌లు పద్మకిషన్, రమేశ్ పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె విరమణ



సమ్మె విరమణ పత్రం అందిస్తున్న కార్మికులు

కౌటాల: గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె విరమిస్తున్నట్లు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందికి సమ్మె విరమణ పత్రం అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించడంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు విధుల్లో చేరుతున్నామని, ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికులు మోరేశ్వర్, నాగేష్, ప్రకాశ్, బానీత్, కరుణాకర్, దేవాజీ, ప్రశాంత్, కిష్టయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.
కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

ప్రజల సౌకర్యార్థమే ఐరన్ బ్రిడ్జి నిర్మాణం

రెబ్బెన: మాద్వాయిగూడ ప్రజల సౌకర్యార్థమే ఐరన్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టినట్లు జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ అన్నారు. జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు కాలువపై ప్రజలు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కర్రల వంతెనను ఇటీవల ఎమ్మెల్యే ఆత్రం సక్కు పరిశీలించారు. కాలువపై శాశ్వతంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే కాలువపై ఐరన్ బ్రిడ్జి మంజూరు చేశారు. ఇటీవల బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కాగా బుధవారం జెడ్పీటీసీతో పాటు పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు సుదర్శన్‌గౌడ్‌లు పరిశీలించారు.

జీఎంను కలిసిన ఉపాధ్యాయులు

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రవి ప్రసాద్‌ను బుధవారం గోలేటిలోని సింగరేణి ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జీఎంను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలో పని చేస్తున్న విద్యార్థుల వివరాలు, విద్యార్థుల సంఖ్య పాఠశాలలో నెలకొన్న సమస్యలను జీఎం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం సంతోష్, కరస్పాండెంట్ లక్ష్మణరావు, పీఈటీ భాస్కర్ లు పాల్గొన్నారు.

'రాష్ట్ర ప్రభుత్వ తీరుతోనే జాప్యం'

చింతలమానెపల్లి: రాష్ట్ర ప్రభుత్వ తీరుతోనే దిందా వంతెన నిర్మాణంలో జాప్యం జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం మండలంలోని దిందా గ్రామంలో వాగు వద్ద ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దిందా వంతెన కోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి నివేదికలు అందించలేదన్నారు. వంతెన పనులు ప్రారంభించకుండానే నిర్మాణం పూర్తయినట్లుగా బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం అనుమతులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా సరైన వివరాలు పంపకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, నాయకులు డోకె మల్లేష్, శంకర్, లచ్చన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొత్తపల్లి శ్రీనివాస్

'గృహలక్ష్మి'కి దరఖాస్తుల వెల్లువ

ఆసిఫాబాద్‌రూరల్: అర్హులు గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శశికళ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ తమ కార్యాలయంలో మొదటి రోజు 105, రెండో రోజు 673 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యాలయ సిబ్బంది సతీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కౌటాల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకోవడానికి మండల వాసులు బుధవారం బారులు తీరారు. మండల కేంద్రంలోని జిరాక్స్ షాపులు జనంతో రద్దీగా కనిపించాయి. పలువురు దరఖాస్తుదారులు దళారులకు కొంత నగదు ఇచ్చి దరఖాస్తు పత్రాలు నింపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఇప్పటి వరకు 734 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో కార్యాలయ అధికారులు తెలిపారు.



పెంచికల్‌పేట్: రద్దీగా మీసేవ కేంద్రం

పెంచికల్‌పేట్: గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు మండల కేంద్రంలోని మీసేవా కేంద్రాల వద్ద బారులు తీరారు. దరఖాస్తు ఫారంతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాలతో మండలంలోని 12 గ్రామపంచాయతీలకు చెందిన అర్హులు తరలిరావడంతో మీ సేవా కేంద్రాల వద్ద సందడి నెలకొంది.

చట్టాలపై అవగాహన ఉండాలి

ఆసిఫాబాద్‌రూరల్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని నేరాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి యువరాజా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదన్నారు. విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకోవడంతో పాటు విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాబు, లీగల్ అసిస్టెంట్ అంజనదేవి, న్యాయవాది దీపక్‌రావు, ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ పాల్గొన్నారు.

కెరమెరి: చట్టాలపై అవగాహన పెంచుకుని ఆదివాసీలు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆసిఫాబాద్ సీనియర్ సివిల్ జడ్జి యువరాజా అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సంలో సందర్భంగా బుధవారం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, లాల్సా (నేషనల్ అకాడమీ లీగల్ స్టడీ రిసెర్చ్) ఆధ్వర్యంలో మండలంలోని కొఠారి గ్రామంలో ఆదివాసీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్య ఉన్నా జిల్లాలో న్యాయ సేవా సంస్థలోని సెక్రటరీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏజీపీ దీపక్‌రావు, అంజనాదేవి, హరీష్, న్యాయవాదులు ప్రదీప్, నాగరాజు, ఎస్సై విజయ్, సర్పంచ్ గుణవంత్‌రావు తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న జడ్జి యువరాజా

భూకబ్జాలపై పోరాటానికి సిద్ధం

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో విచ్చలవిడిగా జరుగుతున్న భూకబ్జాలపై టీఎస్ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పోరాడుతామని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల్కర్ సాయిరాం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ల్యాండ్ మాఫియా అరికట్టేందుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. ఇక్కడి భూములకు ఒక్కసారిగా ధరలు పెరగడంతో కొంత మంది గ్రూప్‌గా ఏర్పడి ల్యాండ్ మాఫియాకు తెరలేపారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి, అనుమతులు లేకుండా వెంచర్‌లు వేస్తున్నారని తెలిపారు. త్వరలో అక్రమ వెంచర్లపై పూర్తి సమాచారంతో హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు రాజు, సచిన్, జయేందర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిరాం

రోడ్లపై వాహనాలతో ఇబ్బందులు

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని పేపర్ మిల్లుకు వివిధ రకాల ముడి సరుకుల లోడుతో వస్తున్న భారీ వాహనాలను రోడ్లపై నిలుపుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్ కుమార్ అన్నారు. ఈమేరకు బుధవారం సమస్య పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, పేపర్ మిల్లు జనరల్ మేనేజర్లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

'తొలిమెట్టు' పకడ్బందీగా నిర్వహించాలి

కెరమెరి: తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పకడ్బందీగా నిర్వహించాలని మండల నోడల్ అధికారి ఆడే ప్రకాశ్ అన్నారు. బుధవారం మండలంలోని బారేమోడి, లేండిగూడ పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు ఐడీ కార్డులు, టై, బెల్టులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం క్రాంతి, టీచర్లు ఉన్నారు.



ఐడీ కార్డులు, బ్యాడ్జీలు అందజేస్తున్న ఆడే ప్రకాశ్

సంక్షిప్త వార్తలు

ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలి

రెబ్బెన: కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని ప్రతీ సింగరేణి ఉద్యోగి, సింగరేణతరులు ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని ఏరియా జీఎం రవి ప్రసాద్ అన్నారు. బుధవారం గోలేటిలోని తన కార్యాలయంలో మాట్లాడారు. ప్రతీ గ్రామంలోని పోస్ట్ ఆఫీసుల్లో త్రివర్ణ పతాకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 13 నుంచి 15 వరకు ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలని కోరారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'

రెబ్బెన: విద్యారంగ సమస్యలు పరిష్కరించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రవీందర్ అన్నారు. బుధవారం గోలేటిలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పూదరి సాయి, డివిజన్ కార్యదర్శి పర్వతి సాయి, మండల అధ్యక్షుడు జాడి సాయి, మండల కార్యదర్శి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మాత్రలు వేసుకోవాలి

కాగజ్‌నగర్‌టౌన్: బోదకాలు వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ మాత్రలు వేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్‌లో బుధవారం మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో జాతీయ బోదకాలు నివారణ కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, అధికారులు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఈ నెల 10న మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌లో భాగంగా బోదకాల వ్యాధి నివారణ మందుల పంపిణీకి సహకరించాలని కోరారు.